క్లుప్తంగా

నిరుపేద ముస్లిం కుటుంబానికి చేయూత



నెల్లూరు(బృందావనం): నిరుపేద ముస్లిం యువతి వివాహానికి సంబంధించిన గృహ సామగ్రిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు, 48వ డివిజన్ ఇన్చార్జి సిద్ధిఖ్ అందజేశారు. నగరంలోని కోటమిట్టలో గల తన కార్యాలయం వద్ద వీటిని ఆదివారం ఆయన ఇచ్చారు. ఎమ్మెల్సీ, పార్టీ నెల్లూరు నగర ఇన్చార్జి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి సూచనలు, సలహాల మేరకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు.

ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి



మాట్లాడుతున్న సుబ్బారావు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మహంకాళి సుబ్బారావు డిమాండ్ చేశారు. సంతపేటలోని సీపీఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ జిల్లా మహాసభలను ఆదివారం ప్రారంభించారు. సంస్థ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును నిరసిస్తూ ఆందోళనలను పెద్ద ఎత్తున చేపడతామని చెప్పారు. డీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం 16 మందితో నూతన కౌన్సిల్‌ను ఏర్పాటు చేశారు. ఏఐవైఎఫ్ జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా విజయ్‌కుమార్, మున్నాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, నేతలు మధు, ఆనంద్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నాటక ప్రదర్శనలు



నెల్లూరు(బృందావనం): రంగస్థల నటుడు చీమకుర్తి నాగేశ్వరరావు వర్ధంతిని గాంధీబొమ్మ సమీపంలోని స్వతంత్ర పార్కులో సింహపురి పద్య నాటక కళాకారుల సంక్షేమ సంఘ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాటకాలను వివిధ ప్రాంతాలకు చెందిన రంగస్థల నటులు ప్రదర్శించారు. అనంతరం 50 మంది పద్య, నాటక కళాకారులకు గుర్తింపు కార్డులను అందజేశారు. సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భద్రాచలం బాబు, చక్రపాణి, 25 కళా సంఘాల అధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి, కోశాధికారి కొమ్మిరెడ్డి హరనాథ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు చెంచురామయ్య, సహాయ కార్యదర్శి దండి సురేష్‌బాబు, గౌరవాధ్యక్షుడు తిరుపాల్‌రెడ్డి, ఖాజామస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

తబలా కళాకారుడి మృతి

నెల్లూరు(బృందావనం): తబలా కళాకారుడు, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు వడిగల మోహన్ జనార్దన్ (68) అంబాపురంలోని తన స్వగృహంలో తుదిశ్వాసను విడిచారు. ఈతకోట సుబ్బారావు, దోర్నాల హరిబాబు తదితరులు సంతాపం తెలియజేశారు.

దేశాభివృద్ధిలో భాగస్వాములవ్వాలి



వెంకటాచలం: దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వాములవ్వాలని వీఎస్‌యూ ఇన్చార్జి వీసీ విజయభాస్కర్‌రావు పిలుపునిచ్చారు. మండలంలోని కాకుటూరులో ఉన్న విక్రమ సింహపురి యూనివర్సిటీలో జాతీయ జెండాను ఆయన ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రజాస్వామ్యం కేవలం పాలనా విధానం మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తుచేశారు. వీఎస్‌యూలో వివిధ విభాగాల్లో పనిచేసిన అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు జాతీయ, రాష్ట్ర స్థాయిలో అవార్డులు పొందడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. కాగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. వీఎస్‌యూ ఇన్చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత, ప్రిన్సిపల్ సీహెచ్ విజయ పాల్గొన్నారు.

మువ్వన్నెల రెపరెపలు



కార్పొరేషన్ కార్యాలయంలో..

నెల్లూరు(క్రైమ్): గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా ఆదివారం నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

- తన క్యాంప్, జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎస్పీ కృష్ణకాంత్ ఎగురవేశారు.
- నగరంలోని పోలీస్‌స్టేషన్లలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఇన్‌స్పెక్టర్లు చిట్టెం కోటేశ్వరరావు, అన్వర్ బాషా, దశరథరామారావు, రోశయ్య, శ్రీనివాసులురెడ్డి, సాంబశివరావు పాల్గొన్నారు.
- ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్లో నిర్వహించిన కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు వెంకటరెడ్డి, రామకృష్ణ.. సీసీఎస్ పోలీస్‌స్టేషన్లో ఇన్‌స్పెక్టర్లు సీతారామయ్య, అశోక్ పాల్గొన్నారు.

నెల్లూరు(అర్బన్): కలెక్టరేట్లో జాతీయ జెండాను జేసీ కార్తీక్ ఎగురవేశారు. తొలుత గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డీఆర్వో ఉదయభాస్కర్‌రావు, కలెక్టరేట్ ఏఓ విజయకుమార్, జిల్లా సమాచార, పౌరసంబంధాల శాఖ డీడీ సదారావు, డీసీఓ గుర్రప్ప పాల్గొన్నారు.

- నగరంలోని వినియోగదారుల కోర్టులో జాతీయ జెండాను వినియోగదారుల కోర్టు జడ్జి జింకారెడ్డి శేఖర్ ఎగురవేశారు. కమిషన్ సభ్యురాలు బాలసుధ, ఏఓ కోటేశ్వరరావు, బెంచ్ సీనియర్ క్లర్క్ అమీర్‌జాన్ పాల్గొన్నారు.

నెల్లూరు (లీగల్): జిల్లా కోర్టు ఆవరణలో గణతంత్ర దినోత్సవాన్ని న్యాయశాఖ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. జాతీయ పతాకాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని ఎగురవేశారు.

- బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు వేనాటి చంద్రశేఖర్‌రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వర్, ప్రధాన కార్యదర్శి సుందరయ్యయాదవ్, జాయింట్ సెక్రటరీ వరప్రసాద్, ట్రెజరర్ ధన్‌పాల్ రమేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

నెల్లూరు (పొగతోట): జెడ్పీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని సీఈఓ విద్యారమ ఎగురవేశారు. ముఖ్యఅతిథిగా జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ హాజరయ్యారు. డిప్యూటీ సీఈఓ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

- డ్వామా కార్యాలయంలో పీడీ గంగాభవాని.. డీఆర్డీఏ కార్యాలయంలో పీడీ నాగరాజకుమారి.. డీపీఓ కార్యాలయంలో డీపీఓ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు.



జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎస్పీ కృష్ణకాంత్

నెల్లూరు(బారకాసు): నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడంతో పాటు మెరుగైన పౌరసేవలందించడమే లక్ష్యంగా అనేక చర్యలు చేపడుతున్నామని కమిషనర్ సూర్యతేజ పేర్కొన్నారు. కార్పొరేషన్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మహాత్మాగాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యాలయ ప్రాంగణంలో పరేడ్‌ను మున్సిపల్ పాఠశాలల ఎన్‌సీసీ క్యాడెట్లు నిర్వహించారు. ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి ప్రశంసపత్రాలను అందజేశారు. బీవీఎస్ బాలికల పాఠశాల విద్యార్థినులు ఆలపించిన వందేమాతరం గీతం.. దర్గామిట్ట జెడ్పీ పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మేయర్ స్రవంతి, కార్పొరేటర్ సత్తార్‌బాషా, అదనపు కమిషనర్ నందన్, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఎస్ఈ రామ్మోహన్‌రావు, ఎంహెచ్ఓ చైతన్య పాల్గొన్నారు.

- నగరంలోని మెప్మా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పీడీ రాధమ్మ పాల్గొన్నారు.

నెల్లూరు(బృందావనం): పొదలకూరు రోడ్డులోని జెడ్పీ హైస్కూల్లో జిల్లా ప్రజా వాకర్స్ సంఘ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ వెంకటేశ్వర్లు, సంఘ గౌరవాధ్యక్షుడు మెట్టు సుధాకర్‌రెడ్డి, అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ఖాజామస్తాన్, చెంచయ్య, కృష్ణయ్య, ఖాసిం, రాజగోపాల్, వెంకటరమణయ్య, హర్షవర్ధిని పాల్గొన్నారు.

- భక్తవత్సలనగర్‌లోని పెన్షనర్ల సంక్షేమ భవనంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం నేత్ర పరీక్షలను స్మార్ట్ విజన్ కంటి ఆస్పత్రి అధినేత బీరం రాజేంద్రరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. 2025 పాకెట్ డైరీలు, విశ్రాంత సహాయ సోషల్ వెల్ఫేర్ అధికారి పరబ్రహ్మం రచించిన సంక్షేమ సౌరభాలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. పెన్షనర్ పెంచలయ్య, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్మెమ్ గౌస్, కామయ్య, శ్రీహరి, ఖాసిం, సుబ్బారావు, వెంకటస్వామి, అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌వీఎస్ మూర్తి, గోపాల్, వీరేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.
- జనహిత, వాత్సల్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారతీయ విద్యావికాస్ ఇంగ్లిష్ మీడియం స్కూల్, జీవీఆర్ఆర్ కళాశాలలో గణతంత్ర దినోత్సవాన్ని సంస్థ కార్యనిర్వాహక కార్యదర్శి సాంబశివరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. జాతీయ జెండాను సీనియర్ అడ్వొకేట్ రామదండు ఎగురవేశారు. గుండె వైద్య నిపుణుడు శ్రీనివాసరాజు, భగవద్గీత భవన వైస్ చైర్మన్ నందకిశోర్, ఏపీ హంస జిల్లా అధ్యక్షుడు చేజర్ల సుధాకర్‌రావు, జీవీఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ రవికుమార్, నగేష్‌రెడ్డి, విశ్రాంత ఎస్సై పుల్లారెడ్డి పాల్గొన్నారు.
- ఆర్టీసీ బస్‌స్టేషన్ సమీపంలోని రోటరీ క్లబ్ నెల్లూరు ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నరేష్, అఖిలేష్, రవీంద్ర, అసిస్టెంట్ గవర్నర్ కొండా శేఖర్‌రెడ్డి, ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.
- నగరంలోని రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో నిర్వహించిన కార్యక్రమంలో దేవదాయ శాఖ జిల్లా అధికారి కోవూరు జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

నెల్లూరు(సెంట్రల్): నగరంలోని విజయ డెయిరీలో జాతీయ పతాకాన్ని చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ఆవిష్కరించారు. ఎండీ కృష్ణమోహన్ పాల్గొన్నారు.

నెల్లూరు (టౌన్): నగరంలోని డీకేడబ్ల్యూ డిగ్రీ కళాశాలలో జాతీయ జెండాను ఎన్‌సీసీ క్యాడెట్లతో ఎగురవేసి సైనిక వందనాన్ని సమర్పించారు. విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ప్రిన్సిపల్ గిరి, వైస్ ప్రిన్సిపల్ రమణ, అధ్యాపకుడు రాంబాబు పాల్గొన్నారు.

- మాగుంట లేఅవుట్లోని విశ్వసాయి జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సత్యనారాయణ, డైరెక్టర్ కృష్ణమోహన్ పాల్గొన్నారు.
- చిల్డ్రన్స్ పార్కు రోడ్డులోని విశ్వసాయి స్కూల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రిన్సిపల్ రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.
- రామలింగాపురంలోని నారాయణ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కరుణకుమార్, విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, డీన్ నరేంద్రరెడ్డి, ప్రిన్సిపల్స్ వెంగళరావు, సోనీ, అడ్మినిస్ట్రేటివ్ అధికారి రంజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- నవాబుపేటలోని రవీంద్రభారతి స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ దివాకర్, డీన్ శ్రీనివాసులురెడ్డి, ప్రిన్సిపల్ నిరుపమ, అకడమిక్ ఇన్చార్జి రేష్మా పాల్గొన్నారు.
- జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డీఈఓ బాలాజీరావు, ఏడీ ప్రసన్నలక్ష్మి, ఏఎంఓ సుధీర్‌బాబు పాల్గొన్నారు.

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు అమరేంద్రరెడ్డి, పొన్నం రవిచంద్ర, కోశాధికారి గోపీనాథ్, గౌరవాధ్యక్షుడు మేకల నరేంద్రరెడ్డి, రాఘవేంద్రశెట్టి, సుబ్బరాజు, రమేష్, జయదేవ్, ఓబుల్‌రెడ్డి, నీలాద్రి, ఖలీల్‌బేగ్ పాల్గొన్నారు.

- ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో గణతంత్ర దినోత్సవాన్ని ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కోళ్ల పరిశ్రమ పితామహుడు పద్మశ్రీ బీవీ రావుకు నివాళులర్పించారు. నెక్ జోనల్ మాజీ చైర్మన్ నలుబోలు బలరామయ్యనాయుడు, అసోసియేషన్ కార్యదర్శి నారాయణరెడ్డి, బెజవాడ సునీల్‌రెడ్డి, రమణారెడ్డి, డాక్టర్ బాలస్వామి, అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కిలారి శ్రీనివాసులునాయుడు, బిరదవోలు రామ్మోహన్‌రెడ్డి, నసీర్ అహ్మద్, సుబ్బారాయుడు, బెల్లం చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు రూరల్: మూలాపేటలో జాతీయ పతాకాన్ని మాజీ సైనికుడు ఇంటి మునెయ్య ఎగురవేశారు. బీజేపీ నేత మిడతల రమేష్, చిత్తూరు పద్మావతి, అల్లూరు నాగేంద్రసింగ్, నాగలక్ష్మి, శ్రావ్య, చంద్ర, భాస్కర్, వీరరాఘవులు, సుబ్బయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని విద్యుత్ భవన్‌లో జాతీయ పతాకాన్ని ఎస్ఈ విజయన్ ఎగురవేశారు. ఈఈలు సోమశేఖర్‌రెడ్డి, పరంధామయ్య, శ్రీనివాసరావు, సుధాకర్, అకౌంట్స్ ఆఫీసర్ విజిత పాల్గొన్నారు.

- వెంకటేశ్వరపురంలోని విద్యుత్ సెక్షన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ షరీఫ్, ఏఎల్ఎం సుధాకర్ పాల్గొన్నారు.
- స్టోన్‌హౌస్‌పేటలోని డీసీఎమ్మెస్ కార్యాలయంలో బీఎం వెంకటస్వామి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.
- ఇందిరాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్‌రెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షుడు వెంకట్రావ్‌యాదవ్, డీసీసీ ఉపాధ్యక్షుడు తలారి బాలసుధాకర్, నేతలు ఫయాజ్, శ్రీనివాసులురెడ్డి, మెహన్‌రెడ్డి పాల్గొన్నారు.



కలెక్టరేట్లో..



విజయ డెయిరీలో..



విద్యుత్ భవన్‌లో..



జెడ్పీ కార్యాలయంలో..



బీజేపీ ఆధ్వర్యంలో..



జనహిత, వాత్సల్యలో..



జిల్లా కోర్టు ఆవరణలో..



జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో..



వివేకానంద వాకర్స్ ఆధ్వర్యంలో..

సేవలకు పురస్కారం

విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన పలువురికి ప్రశంసపత్రాలను కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్ తదితరులు అందజేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వీటిని ప్రదానం చేశారు.



ప్రశంసపత్రం అందుకుంటున్న డీటీ లక్ష్మీప్రసన్న



కత్తి శ్రావణి, పోలీస్ కంట్రోల్ రూమ్



ప్రవీణ్‌కుమార్, చైర్మన్, నేస్తం ఫౌండేషన్



నవీన్, కంప్యూటర్ ఆపరేటర్



కృష్ణారావు, కమిషనర్ పీఆర్వో



మధు, కమిషనర్ ఫొటోగ్రాఫర్



రమేష్‌చౌదరి, కోవూరు ఈఈ



శ్రీనివాసరావు, ఈఈ, సివిల్ విభాగం

విద్యుత్ శాఖలో..

విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యుత్ శాఖ అధికారులకు ప్రశంసపత్రాలను ఎస్పీడీసీఎల్ సీఎండీ సంతోషరావు తిరుపతిలో అందజేశారు. విద్యుత్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రశంసపత్రాలను ఎస్ఈ విజయన్ ప్రదానం చేశారు. – నెల్లూరు(వీఆర్సీ సెంటర్)



సీఎండీ చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి



ఎస్ఈ విజయన్ చేతుల మీదుగా ప్రశంసపత్రాన్ని అందుకుంటున్న జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ సుహాసిని



శేషాద్రి బాలచంద్ర, ఈఈ



శ్రీధర్, ఈఈ



దామోదర్‌రెడ్డి, ఏఈ



అల్తాఫ్, డీఈఈ

ఘనంగా సాయిహృదయ మందిర వార్షికోత్సవం



నెల్లూరు(బారకాసు): గోమతినగర్‌లోని సాయిహృదయ మందిర వార్షికోత్సవ వేడుకలను సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తన, అనంతరం సత్యసాయి మందిరంలో స్వామివారిని వివిధ పుష్పాలతో అలంకరించారు. బాలవికాస్ ప్రస్తుత, పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. అనంతరం మంగళహారతి, ప్రసాదాన్ని అందజేశారు. మందిర గౌరవాధ్యక్షుడు మురళీకృష్ణ, సమితి జిల్లా అధ్యక్షుడు సుధాకర్, కన్వీనర్ కొండా శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

అనధికార మద్యం విక్రేత అరెస్ట్

నెల్లూరు(క్రైమ్): అనధికార మద్యం విక్రయాలపై ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ నెల్లూరు – 1 అధికారులు దాడులను ఆదివారం చేపట్టారు. కోడూరుపాడు సమీపంలోని కల్తీ కాలనీ బస్టాప్ వద్ద మద్యాన్ని అనధికారికంగా విక్రయిస్తున్న అదే ప్రాంతానికి చెందిన ప్రశాంత్‌ను అరెస్ట్ చేసి 10 క్వార్టర్లను స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ ఎస్సై ప్రభాకర్‌రావు, కానిస్టేబుల్ రాజాజీ పాల్గొన్నారు.

యోగా సాధనతో జీవన విధాన మార్పు



నెల్లూరు(బృందావనం): జీవన విధానాన్ని మార్చగల శక్తి యోగా సాధనకు ఉందని హరిద్వార్‌లోని పతంజలి యోగ్ పీఠ్ సెంట్రల్ ఇన్చార్జి చీఫ్ పరమార్థదేవ్ మహరాజ్ పేర్కొన్నారు. నగరంలోని కస్తూరిదేవి గార్డెన్స్‌లో ఉచిత సమీకృత యోగా శిబిరాన్ని పతంజలి యోగా సమితి, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్, యోగా మిత్రమండలి జిల్లా శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో యోగా ప్రాధాన్యాన్ని ఆదివారం ఆయన వివరించారు. ప్రాణాయామం, ధ్యాన పాఠాలను దాదాపు 250 మందికిపైగా సాధకులు అభ్యసించారు. రామచంద్ర మిషన్ నెల్లూరు కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటకృష్ణ, పతంజలి యోగా సమితి మహిళా విభాగ రాష్ట్ర అధ్యక్షురాలు పద్మావతి, అపోలో హాస్పిటల్ డాక్టర్ వైదేహి, ఆరెస్సెస్ కుటుంబ ప్రబోధన్ పుట్టా శేషు, మారుతిప్రసాద్, చెన్నైకు చెందిన ప్రొఫెసర్ చంద్రశేఖర్, యోగా స్పెషలిస్ట్ చంద్రశేఖర్ రాజు, నిర్మల నరసింహారెడ్డి, పతంజలి యోగ్ పీఠ్ రాష్ట్ర అధ్యక్షుడు బాలోజీ యోగాచార్య, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడు విజయకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సంగీత నృత్యోత్సవం



నెల్లూరు(బృందావనం): గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని పురమందిరంలో సంగీత నృత్యోత్సవాన్ని పినాకినీ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మురళీమోహన్‌రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. కళాకారులను అభినందిస్తూ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. సెట్నెల్ సీఈఓ నాగేశ్వరరావు, రఫీ అహ్మద్, కొండూరు హరినారాయణరెడ్డి, ఏకే రాయల్, అందె శ్రీనివాసులు, షబ్బీర్, జయప్రకాష్, రియాజ్‌బాషా, కృష్ణ, పాండు తదితరులు పాల్గొన్నారు.